ముమ్మరంగా ఉపాధి పనులు

- పెన్‌పహాడ్ మండలంలో 3,90,141 పని దినాల లక్ష్యం
- పనులు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్న కూలీలు

పెన్‌పహాడ్ : గ్రామాల్లో వలసలు నివారించి ఉన్న ఊరిలో ఉపాధి కల్పించేందుకు తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జోరందుకున్నాయి. ఈ పథకం కింద జాబ్‌కార్డు కలిగిన కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను పెన్‌పహాడ్ మండలంలో 3,90,141 పని దినాలు కల్పించాలని నిర్ణయించారు. అందులో ఇప్పటి వరకు వివిధ గ్రామాల కూలీలకు 3,55,959 రోజుల పని కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు వరకు నిర్దేశించిన లక్ష్యం చేరుకుంటామని పేర్కొంటున్నారు. దీంతో మండలంలో జాబ్‌కార్డు కలిగిన 8894 కుటుంబాలు లబ్ధిపొందనున్నారు.

ఉపాధి పనులకు పెరిగిన డిమాండ్..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి పనులు చేసిన భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12వేలు అందిస్తామని పేర్కొంది. దీంతో గ్రామాల్లో ఉపాధి పనులకు మరింత డిమాండ్ పెరుగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పనులు ఎప్పుడు కల్పిస్తే అప్పుడు వస్తామని కొందరు కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లను కలిసి కోరుతున్నట్లు తెలుస్తోంది.

ప్రజా ప్రయోజన పనులు..

గతంలో తమ పొలాలకు వెళ్లేందుకు రైతులే తలాకొంత నగదు జమ చేసుకొని రోడ్డు వేసుకునే వాళ్లు. ప్రస్తుతం ఉపాధి హామీ కింద ఫార్మేషన్ రోడ్లు నిర్మిస్తుండడంతో అన్నదాతలకు ఆర్థిక భారం తప్పినట్లయింది. గ్రామాల్లో కాల్వలు, కుంటలు, చెరువుల్లో మట్టి పూడిక తీత పనులు చేపట్టి నీటినిల్వలు పెంచుతున్నారు. పొలాలకు వెళ్లేందుకు రైతులకు బాటలు నిర్మిస్తున్నారు. ఇంకుడుగుంతలు, పశువులకు షెడ్లు నిర్మిస్తున్నారు. గ్రామానికో నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్నారు.


మాచారంలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

లక్ష్యాన్ని చేరుకుంటాం


ఉపాధి హామీ పథకం కింద మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని మార్చి చివరి వరకు చేరుకుంటాం. గ్రామాల్లో జాబ్‌కార్డు ఉండి అడిగిన వారందరికీ పనులు కల్పిస్తున్నాం. ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం.

– వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ

క్లుప్తంగా

సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం


మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ కమిషనర్

సూర్యాపేట: సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కొప్పుల వేణారెడ్డిని ఆదివారం మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ ఉయ్యాల సోమయ్య, టీపీఎస్ శశికుమార్, జూనియర్ అసిస్టెంట్లు ఎండీ గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఇండ్ల మనోజ్‌కుమార్, అజీముద్దీన్, బాషుమియా, శ్రీను, శివశంకర్, పూర్ణచంద్రరెడ్డి, హరీష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి సీతా రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ఈ నెల 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 14న స్వామివారి కల్యాణం, 16న రథోత్సవం, 18న చక్రస్నానం, 20న దోపోత్సవం(బండ్ల ఊరేగింపు) తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకుడు కూరేశం సంతోష్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాసర్లపహాడ్‌లో గురుకుల భవనాన్ని నిర్మించాలి

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల భవనం కోసం మండల పరిధిలోని కాసర్లపహాడ్‌లో కేటాయించిన స్థలంలో వెంటనే భవన నిర్మాణ పనులు చేపట్టాలని పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో పదేళ్ల కిందట ఏడు ఎకరాల స్థలాన్ని గురుకుల పాఠశాల భవనం కోసం కేటాయించారని చెప్పారు. కానీ ఇంతవరకు భవన నిర్మాణం జరగలేదని తెలిపారు.

చెరువు మట్టి తరలింపు


చెరువు వద్ద ఉన్న జేసీబీ, ట్రాక్టర్లు

చివ్వెంల : సూర్యాపేటకు చెందిన కొంతమంది వ్యాపారులు తమ లాభార్జన కోసం మండల కేంద్రంలోని చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కనే చెరువు ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వ్యాపారులు ట్రాక్టర్ ఒక ట్రిప్పుకు సమీప గ్రామాలకు రూ.500, సూర్యాపేటకు రూ.1000 వసూలు చేస్తూ లాభాలు గడిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా గరిణె ఉమ

కోదాడ : పట్టణానికి చెందిన గరిణె ఉమామహేశ్వరి ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం నాయకులు ఆదివారం తెలిపారు. పట్టణానికి చెందిన మహిళకు జిల్లా పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరిని ఇమ్మడి రమేష్, వంగవేటి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి సతీష్, దివ్వెల రామారావు, ఇమ్మడి అనంతచక్రవర్తి, వంగవేటి భరత్‌చంద్ర అభినందించారు.

కేజీబీవీ పరిశీలన

మద్దిరాల: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీజేపీ మద్దిరాల మండల అధ్యక్షుడు వద్దాణం కిరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని అందిన సమాచారం మేరకు ఆదివారం ఆయన ఆ పాఠశాలను తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల ఇన్‌చార్జ్ మీనాను కోరారు. వంటల విషయంలో అలసత్వం వహించొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వంగూరి రమేష్, నాయకులు విక్రమచారి, వల్లపు అశోక్, శ్రీహరి, శంభయ్యనాయుడు, తులసీదాస్, తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాలలోని కేజీబీవీని పరిశీలిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు వద్దాణం కిరణ్‌కుమార్

గౌడలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి


మాట్లాడుతున్న బిక్కి బుచ్చయ్యగౌడ్

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గౌడలు ప్రమాదాల బారిన పడకుండా అందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్యాంకు బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి గౌడ వ్యక్తికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. వృత్తి నిర్వహిస్తున్న వారందరికీ లైసెన్స్‌లు ఇవ్వాలని అన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా కేంద్రాలు ఏర్పాటు చేసి గౌడలు ఆర్థికంగా బలపడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దంతూరి సోమన్న, జిల్లా ఉపాధ్యక్షుడు జలగం మల్లేష్, మండల అధ్యక్షుడు గుణగంటి భిక్షం, నాయకులు కసగాని బ్రహ్మం గౌడ్, గిలకత్తుల సోమయ్య, కట్ల కరుణాకర్, బట్టిపల్లి వెంకన్న, అబ్బగాని లక్ష్మయ్య, గుణగంటి శ్రీను, వెంకన్న, గుండ్ల లింగయ్య, గిలకత్తుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు


నెమ్మికల్లులో కేక్ కట్ చేస్తున్న నాయకులు


నాగారంలో..

ఆత్మకూర్ (ఎస్) : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా అద్దంకి దయాకర్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో మండల వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. నెమ్మికల్‌తోపాటు పలు గ్రామాల్లో కేక్‌లు కట్ చేశారు.

నాగారం : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా అద్దంకి దయాకర్‌ను ప్రకటించడంతో మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి సోమయ్య, చిప్పలపల్లి ఉపేందర్, కన్నెబోయిన నాగరాజు పాల్గొన్నారు.

మహిళలపై హింసను అరికడదాం


ఆత్మకూర్(ఎస్) : మాట్లాడుతున్న టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు పూలన్


అర్వపల్లి : పర్సాయపల్లిలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేస్తున్న మహిళలు

ఆత్మకూర్(ఎస్) : మహిళలపై హింసను అరికడదామని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు పూలన్ అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని బోట్యతండాలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. మహిళా చట్టాల అమలుపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే అందాల పోటీలను అడ్డుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, బుజ్జి, విజయ, మంగమ్మ, జీజ లక్ష్మి, అచ్చమ్మ, గమ్మి, చాంప్లి పాల్గొన్నారు.

అర్వపల్లి : పర్సాయపల్లి గ్రామంలో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. కేక్ కట్ చేసి పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్‌కే. యాకూబ్, పూజారి అంజయ్య, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు బొడ్డు చెన్నయ్య, చింతల లింగయ్య, కొప్పు రామచంద్రు, ఎస్‌కే. సలీమ్, మద్రిపల్లి సురేష్, నాగయ్య, లింగయ్య, మల్లయ్య, రామలింగం, పి.అంజయ్య, హుస్సేన్, జంపాల శ్రీను, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

తుంగతుర్తి : సీఎం రిలీఫ్ ఫండ్‌ను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ తుంగతుర్తి గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు అన్నారు. తుంగతుర్తికి చెందిన కొండ పద్మ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆమెకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.31,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం పంపిణీ చేశారు.

ఇంటి నిర్మాణం పరిశీలన

చివ్వెంల : బి.చందుపట్లలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న భూమిలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టాడు. దీంతో ఈఓ కుశలయ్య ఆదివారం గ్రామంలోని ఆలయ భూమిలో నిర్మిస్తున్న ఇంటిని పరిశీలించారు. సంబంధిత వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణం వెంటనే ఆపివేయాలని ఆదేశించారు.

ఆది, బుధవారాల్లో ఉచిత యోగా, ధ్యాన శిక్షణ

అర్వపల్లి : అర్వపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంలో ప్రతి ఆది, బుధవారాల్లో ఉచిత యోగా, ధ్యాన శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని సూర్యాపేట హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సెంటర్ ప్రశిక్షకులు ఎం. వెంకటరంగారావు, ఏడుకొండలు చెప్పారు. అర్వపల్లిలోని ధ్యాన శిక్షణ కేంద్రంలో ఆదివారం హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్‌ల ఆధ్వర్యంలో సత్‌సంగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ధ్యాన సాధన విధానం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యాసకులు వనం రమేష్, మనుబోతుల వీరయ్య, మేకల సత్యనారాయణ, ఉమారాణి, దడిపల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నాగారం: పసునూర్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు


తుంగతుర్తి : విద్యాభారతి పాఠశాలలో..

నాగారం : పసునూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 1987–88 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకొని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మురళీధర్‌రెడ్డి, డి.నర్సిరెడ్డి, రాంరెడ్డి, సీహెచ్ లింగయ్య, సీహెచ్ బ్రహ్మచారి, ఎం. స్వామి, పూర్వ విద్యార్థులు గండెల శ్రీనివాస్, రాము, జి. శ్రీనివాస్, కె.శ్రీనివాస్, కమటం మంజుల, మామిడి భారతమ్మ, భిక్షం, వెంకటనారాయణ, అంజయ్య, దేవేందర్, పున్నయ్య, శ్రీలక్ష్మి, కర్రయ్య, శివకోటి కృష్ణ, రామరత్నం, జె.శోభ, ఎస్.భాస్కర్, గుండగాని శ్రీనివాస్, పి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీవిద్యాభారతి పాఠశాలలో 1998–1999 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం తమకు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, సోమన్న, నజీరోద్దీన్, వెంకటగోపాల్, గుండగాని రాములు, బాబు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రవన్న ఆశయసాధనకు కృషి చేయాలి


డి.కొత్తపల్లిలో రవన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

నాగారం : ప్రతిఘటన పోరాటాల సారథి రాయల సుభాష్ చంద్రబోస్(రాయల రవన్న) ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్‌రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. రాయల రవన్న వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో డి.కొత్తపల్లి గ్రామ స్టేజీ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రవన్న విద్యార్థి దశ నుంచే విప్లవ భావాలు అలవర్చుకొని వ్యవస్థ మార్పు కోసం చివరి శ్వాస వరకు పోరాటం కొనసాగించాడని కొనియాడారు. రవన్న త్యాగాల స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని అన్నారు. రవన్న 9వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 11న ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్రకళింగారెడ్డి, తుక్కని లింగారెడ్డి, పేరాముళ్ల నర్సయ్య, పడిశాల సంజీవ, సోమేశ్, బాషబోయిన లింగయ్య, లింగాల లక్ష్మ య్య, సైదులు, పేరాముళ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నూతనకల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసగించిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ గాడ్డుల రజితలింగరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. రైతులకు సాగునీటిని అందించకపోవడం వల్ల వేల ఎకరాల పంటలు ఎండిపోయాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్, రామస్వామి, నారాయణ, కృష్ణమచారి, సైదులు, నాగరాజు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్సారెస్పీ నీటిని అందించి ఆదుకోవాలి


మాట్లాడుతున్న దండ వెంకటరెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : కాలువల ద్వారా ఎస్సారెస్పీ నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండ వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మార్చి 26న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడికి రైతులందరూ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, సీనియర్ నాయకులు బెల్లంకొండ చక్రయ్య, మండల కమిటీ సభ్యులు సోనబోయిన ఉపేందర్, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, యాతాకుల మల్లయ్య, గుండు లింగయ్య, రాచకొండ సైదులు, ఎరుకల నాగరాజు, మూల విజయ్ పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

మోతె : మండలంలో ఎండుతున్న వరిపంటలకు పాలేరు రిజర్వాయర్ నుంచి సాగునీరు అందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చిత్రపటాలకు ఆదివారం పాలేరు బ్రిడ్జిపై కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో నీరులేక ఎండుతున్న వరిపంటల పరిస్థితిని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతికి వివరించడంతో స్పందించి పాలేరు నుంచి మండలానికి సాగు నీరు అందించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, నాయకులు పులి ఈదయ్య, నర్సింహాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు టి.అశోక్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం

అర్వపల్లి : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్వపల్లిలోని పీహెచ్‌సీలో ఆదివారం నర్సింగ్ ఆఫీసర్ కళమ్మ, సిబ్బంది కొమారి శైలజను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, బొరోజు ఉపేందర్, వల్లాల ఖాజ, సందీప్, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వర్గీకరణ తర్వాతే ఫలితాలు ప్రకటించాలి

ఆత్మకూర్(ఎస్) : ఎస్సీ వర్గీకరణ తర్వాతే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణమాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతోపాటు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేస్తే మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు పెడమర్తి ఉమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మిరియాల చిన్ని మాదిగ, పొట్టపెంజర మురళి మాదిగ, పాల్వాయి వెంకటేష్ మాదిగ, పిడమర్తి వెంకటేష్ మాదిగ, బత్తుల వీరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.


నిరవధిక దీక్ష చేస్తున్న నాయకులు

రూ.5లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం


పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సామేల్ ఎన్ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ. 5లక్షలు మంజూరు చేయించగా ఆదివారం పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ నిధులతో సుమారు 500మీటర్ల మేర సీసీరోడ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కల్లుగీత విభాగం రాష్ట్ర కార్యదర్శి బద్దం యాదగిరిగౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం లింగరాజు, నల్లగుంట్ల శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు బన్నీ, గైగుళ్ల వెంకన్న, శ్రీరాములు, మల్లయ్య, రమేష్, యుగేందర్, శేఖర్, నాగార్జున, అల్లయ్య, సైదులు, చంటి, గైగుళ్ల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన

అర్వపల్లి : మత్తు పదార్థాలు, మద్యానికి ప్రజలు దూరంగా ఉండాలని అర్వపల్లి ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ కోరారు. మద్దిరాల మండలం గోరెంట్ల జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ఆదివారం స్థానికంగా మద్యపానం, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ నల్లటి దుస్తులు, క్యాప్ ధరించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆ ఉపాధ్యాయుడికి మద్దతుగా పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాల వలన యువత పెడదారి పడుతున్నారని చెప్పారు. ఉపాధ్యాయుడు ప్రభాకర్ నిర్వహిస్తున్న మద్యం వద్దు.. ఆరోగ్యమే ముద్దు కార్యక్రమం అభినందనీయమన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం


మద్దిరాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న మార్త కృష్ణమూర్తి, తదితరులు

మద్దిరాల : మండల కేంద్రంలో విద్యుత్‌లోడ్ సమస్య పరిష్కారం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులతో మాట్లాడి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సుల్తాన్ నరేష్, గ్రామశాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, మల్లారపు కాశయ్య, కొత్తపల్లి శేఖర్, గుండ్ల రమేష్, సుబ్బు, కోట సత్యనారాయణ, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

● వేసవిలో మంచుదుప్పటి


రోడ్డుపై లైట్లు వేసుకుని వస్తున్న వాహనాలు


మంచులో దండుమైసమ్మ దేవాలయం

వేసవి ప్రారంభమై మధ్యాహ్నం వేళ ఎండలు మండుతుండగా ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్ పరిధిలో ఆదివారం తెల్లవారుజాము నుంచి మంచు కురిసి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఉదయం 9 గంటల వరకు మంచు కురడంతో స్థానిక రహదారిపై వెళ్లే వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వచ్చింది. దీంతో పనులకు వెళ్లాల్సిన జనం కాస్త ఇబ్బందులు పడ్డారు. - ఆత్మకూర్(ఎస్)

పాఠశాల వార్షికోత్సవం

కోదాడరూరల్ : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గౌరీనాథ్, డాక్టర్ నిర్మల, మాజీ కౌన్సిలర్ తిపిరిశెట్టి సుశీల అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆదిత్య స్కూల్ వార్షికోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కొండపల్లి హైందవి, మట్టా పుల్లయ్య, గంధం బంగారు, గూడూరు అంజలి, మహబూబా, శ్వేత, వనిత పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కోదాడ : భాషా పండితులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్లా కోరారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన పండితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 20సంవత్సరాలుగా ప్రమోషన్‌లు లేక ఇబ్బంది పడుతున్న తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులతో పాటు పీఈటీలకు ప్రమోషన్లు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గుంటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భిక్షపతి, లక్ష్మీనారాయణ, బషీర్, సీతరామశర్మ, పద్మావతి, ఫాతిమా పాల్గొన్నారు.